W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం



భద్రాద్రి కొత్తగూడెం

21-5-2025



# పెళ్ళింటా పెను విషాదం

- కరెంట్ రూపంలో నవ వరున్ని కబళించిన మృత్యువు
- ఆనందం మధ్య ఆగిపోయిన భవిష్యత్తు జీవితం
- కొత్త పెళ్లి కూతురు జీవితం చీకటిమయం
- శోక సముద్రం లో ఇరుకుటుంబాలు
- చారవాణి ద్వారా పరామర్శించి దైర్యం చెప్పిన ఎమ్మెల్యే కోరం

05





08

## రావినూతలలో ఎన్టీఆర్ జయంతి

బోనకల్లు మండలంలోని రావినూతల గ్రామంలో దివంగత మహానేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావు జన్మదినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నందమూరి యువసేన రావినూతల శ్రద్ధాభివందనంగా నిర్వహిం చింది.




07

# మెడికల్ మాఫియా మాయాజాలం

## బోర్డుల్లేని షాపుల వెనుక భయంకర నిజం

- డ్రగ్ చట్టాన్ని దెబ్బతీస్తున్న అక్రమ షాపులు
- ఇంటి నుంచే హెూల్‌సేల్ వ్యాపారం ఎన్నో ఏళ్లగామోసం
- జన ఔషధాల పునరుద్ధరణ లేకుండానే కార్యకలాపాలు
- మెడికల్ యూనియన్ల ముసుగులో మాఫియా వ్యవస్థ



ఖమ్మం, మహా

భారతదేశంలో ఆరోగ్యాన్ని కార్పొరేట్ లాభాలకే మించిపోయిన మానవహక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. అయితే ఖమ్మం వంటి పట్టణాల్లో మెడికల్ మాఫియా విచ్చలవిడిగా తలెత్తిన తీరును పరిశీలిస్తే, ప్రజారోగ్యాన్ని నిర్వాకానికి గురిచేస్తున్న అవినీతి మోకాలేసినవిధంగా కనిపిస్తోంది. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టానికి తూట్లు పొడుస్తూ, లైసెన్స్ లేకుండా మందుల షాపులు నడిపిస్తూ, రేకుల షెడ్‌లలో మందు ల నిల్వలు వేసుకుంటూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు.



02

## ఎంపీ వద్దిరాజుతో విద్యార్థినుల ముఖాముఖి

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపీఏస్సీ)పోటీ పరీక్షలకు సంసిద్ధుల వుతున్న విద్యార్థినులకు తన ఆశీస్సులు అందజేశారు. పాండిచ్చేరి, కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు చెందిన పలువురు విద్యార్థినులు సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ (సీహెచ్‌ఏస్‌ఏస్) వ్యవస్థాపక సంచాలకులు డాక్టర్ కన్నెగంటి రమేష్ ఆధ్వర్యాన మర్యాద పూర్వకంగా కలిశారు.

# జాతీయవాదం పట్ల చిన్నచూపు తగదు

## తిరంగ్ యాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నించినవారిపై దేశం ద్రోహం కేసు నమోదు చేయాలి

## శాంతి భద్రతలకు బీజెపి కట్టుబడి ఉంటుంది: బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం - మహా:** ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా ప్రాణాలకు తెగించి, ధైర్య సాహసాలను ప్రదర్శించిన ఆర్మీ జవాన్లు, ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్రమోడీలను కీర్తిస్తూ ఖమ్మం నగరంలో తిరంగ్ యాత్రను నిర్వహిస్తుంటే ఇద్దరు ముస్లిం యువకులు ర్యాలీని విచ్ఛిన్నం చేసే దిశగా దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. జవాన్లను కీర్తిస్తూ దేశాభిమానాన్ని చాటుకుంటున్న జాతీయవాదులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, వారిపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో తిరంగ్ యాత్ర సందర్భంగా జరిగిన ఘటన గురించి ఆయన పలు విషయాలను వెల్లడిరచారు. సోమవారం నగరంలోని ట్యాంక్‌బండ్ నుండి సర్దార్ వల్లబాయ్‌పటేల్ స్టేడియ వరకు జాతీయ వాదుల నేతృత్వంలో నిర్వహించిన తిరంగ్ యాత్ర విజయవంతంగా సాగిందని, అందులో భాగంగా ఇల్లందు క్రాస్‌రోడ్డు వద్ద ఇద్దరు ముస్లిం యువకు ర్యాలీని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో పోలీసులతో వాగ్వివాదం జరిగిందని వెల్లడిరచారు. ఆ వాగ్వివాదాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన జాతీయవాదులపై దుర్భషలాడటంతో పోలీసులు ఇద్దరు ముస్లిం యువకులను పోలీసు స్టేషన్‌కి తరలించారని, అయితే ఇరువురు ముస్లిం యువకులు కాస్తా 200 మందికి సమాచారం ఇచ్చి మత విద్వేషానికి కారణమయ్యారని ఆరోపించారు. ఈ క్రమంలో బిజెపి లీగల్ అడ్వయిజర్ వెంకట్ గుప్తా తమతోపాటు పోలీస్ స్టేషన్‌కు కేసు పెట్టే నిమిత్తం వచ్చి, తన కుటుంబ సభ్యులను ఇంటికి పంపేందుకు బయటకు వెళ్లగా సుమారు 200 మంది ముస్లింలు మూకుమ్మడిగా దాడి చేశారని, ఈ సంఘటన పోలీసుల సమక్షంలోనే జరగడంతో ఖంగుతిన్న పోలీసులు లాఠీ చార్జి నిర్వహించారని తెలిపారు. దేశ ప్రతిష్టను కీర్తించేలా జవాన్లు వీరోచిత పోరాటం చేస్తే దానికి మద్ధతు తెలపాల్సిన భారతీయులు ఇలా మత విద్వేశాలను రెచ్చగొట్టడం బాధాకరమని, జాతీయవాదం పట్ల, భారత ఆర్మీ పట్ల ఇలా చిన్నచూపు తగదని హితవుపలికారు. ఇలా మత విద్వేశాలు రెచ్చగొట్టుకుంటే దాడులకు దిగడమే సరైన మార్గం అనుకుంటే జాతీయవాదులు ఒకొక్కరు ఒక ఆర్మీ జవాన్‌లా వ్యవహరిస్తారని, కానీ శాంతి భద్రతలు, ఒపిక అనేది ప్రతి ఒక్కరికీ ఉండాలి అనేదే భారత సిద్దాంతమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు బిజెపి కట్టుబడి ఉంటుందని, వాటిని విచ్ఛిన్నం చేయాలని చూస్తే చూస్తూ ఊర్కోబోమని హెచ్చరించారు. అనంతరం పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి నున్నా రవికుమార్ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా ర్యాలీని అడ్డుకునేందుకు ప్రయత్నించి, భారతదేశంలో ఉండి, హిందుస్తాన్ ముర్దాబాద్.. పాకిస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేసిన వారిపై దేశద్రోహం కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని విమర్శించారు. ఇద్దరు వ్యక్తులు అనాలోచిత శ్కెలి వలన మతాల మధ్య చిచ్చు ఏర్పడే పరిస్థితి ఏర్పడిరదని, భవిష్యత్తులో ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవీ.రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, అల్లిక అంజయ్య, నంబూరి రామలింగేశ్వరరావు, రవి రాథోడ్, బెనర్జీ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, దనియాకుల వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను సంపన్న వర్గాలకు పంచుతున్న మోడీ



**ఖమ్మం , మహా:** దేశ సంపదను సంపన్న వర్గాలకు ప్రత్యేకించి పెట్టుబడిదారులకు ప్రధాని మోడీ దోచిపెడుతున్నారని అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నేతలు ఆరోపించారు. అటు కార్మికుల శ్రమ దోపిడీకి అవకాశం కల్పిస్తూ దేశానికి వెన్నుముకగా నిలిచిన రైతులను దెబ్బతీస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. మంగళవారం దేశ వ్యాప్త నిరసనలో భాగంగా పాత ధర్నాచౌక్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అంబేడ్కర్ సెంటర్లో జరిగిన సభలో వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ ఐదు శాతం జనాభా కలిగిన కార్పొరేట్ శక్తులు పెట్టుబడిదారుల చేతుల్లో 70 శాతం దేశ సంపద పోగుపడిందని 50 శాతం జనాభా కేవలం మూడు శాతం సంపద కలిగి ఉన్నారని ఆరోపించారు. ధనవంతులను మరింత ధనవంతులుగా చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని పేదలను మరింత పేదలుగా చేసి వివక్షను పాటిస్తున్నారని ఆరోపించారు. వివిధ కార్మిక సంఘాలనేతలు పాల్వంచ కృష్ణ, భద్రం, శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, తోట రామాంజనేయులు, సిహెచ్ సీతామహాలక్ష్మి, దొండపాటి రమేష్, పిట్టల మల్లయ్య, మోహన్రావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, విక్రం, రమ్య, శ్రీనివాస్, సివై పుల్లయ్య, ఎ. అశోక్, రమేష్, లక్ష్మి నారాయణ, ఐ. వెంకన్న, మోహన్రావు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజుతో విద్యార్థినుల ముఖాముఖి

**ఖమ్మం - మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపీఎస్సీ)పోటీ పరీక్షలకు సంసిద్ధులవుతున్న విద్యార్థినులకు తన ఆశీస్సులు అందజేశారు.పాండిచ్చేరి, కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు చెందిన పలువురు విద్యార్థినులు సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ (సీహెచ్‌ఎస్‌ఎస్) వ్యవస్థాపక సంచాలకులు డాక్టర్ కన్నెగంటి రమేష్ ఆధ్వర్యాన మర్యాద పూర్వకంగా కలిశారు.అమెరికా, ఇజ్రాయిల్ దేశాలలో ఉన్నత విద్యనభ్యసించిన రమేష్ 2013లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఏంసీహెచ్‌ఆర్డీ)ఆవరణలో సీహెచ్‌ఎస్‌ఎస్ ను నెలకొల్పి దేశ అంతర్గత భద్రత,విదేశీ వ్యవహారాలపై ఆసక్తి కనబర్చే యువతకు రీసెర్చ్ ఇంటర్న్ షిప్ నిర్వహిస్తున్నారు.ఈ సంస్థలో ఇంటర్న్ షిప్ చేస్తున్న పాండిచ్చేరి యూనివర్సిటీకి చెందిన యు.ప్రత్యూష, ఏస్.కృష్ణాగాయత్రి, ఏస్.కృష్ణానంద, పీ.ఏం.గాయత్రి, డీ.సౌమ్యలు రమేష్ ఆధ్వర్యాన మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్రను కలిసి మొక్కను బహుకరించారు.

## నాలుగు లేబర్ కోడ్‌లు రద్దయ్యేవరకు ఉద్యమం



**భద్రాద్రి కొత్తగూడెం, మే 20 (మహా):** 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వం పై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భూక్య రమేష్ గుడెల్లి యాకయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక రుద్రంపూర్ ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ప్ల కాడ్లతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెరిగిన ధరలు తగ్గించాలని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మొద్దని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా వేతనాలు అమలు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని క్లక్కాడ్లు పెట్టి నిర్ణయించారు నినదించారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులతో పాటు సింగరేణి పనిచేస్తున్న ఉద్యోగస్తులు పర్మనెంట్ కార్మికులు కాంట్రాక్టు కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం అంతా ఒక్క తాటి మీద ఉండి సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రవి కుమార్, తాండ్ర విజయ్ కుమార్, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**వైరా, మహా:** వైరాలో ఈనెల 24 తేదీ శనివారం నాడు ప్రభుత్వ కళాశాల నందు జాబు మేళ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల వివిధ శాఖల అధికారులు , ఐదు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, జాబ్ మేళా గురించి ప్రతి మండలలో గ్రామాలలో ప్రచారం చేయాలని, నిరుద్యోగ యువతీ యువకులు జాబు మేళాను సద్వినియోగం చేసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని ఆయన అన్నారు.80 కంపెనీల అధిపతులతో 5000 పైగా ఉద్యోగాలు ఇచ్చే విధంగా జాబు మేళాను నిర్వహించ దలిచామని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , ఐదు మండలాల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేందర్, తలారి చంద్ర ప్రకాష్, మంగీలాల్ నాయక్, వైరా ఏసిపి రెహమాన్, మున్సిపల్ కమిషనర్ చింత వేణు, సిఐ సాగర్, వైరా ఎస్ఐ రామారావు, కొణిజర్ల ఎస్ఐ సూరజ్ తదితరులు పాల్గొన్నారు

## ట్యాంక్ బండ్ల నిర్మాణానికి రూ.30.60 కోట్లు

**మధిర, మహా:** మధిర నియోజకవర్గంలో 6 నూతన ట్యాంక్బండ్ల నిర్మాణానికి రూ.30.60 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చింతకాని చెరువుకు రూ.7.90 కోట్లు, మాటూరు ట్యాంక్ బండ్కు రూ.90 లక్షలు, చిరుమర్రి ట్యాంక్ బండ్కు రూ.2.90 కోట్లు, ముత్తారం ట్యాంక్ బండ్కు రూ.8.95 కోట్లు, కలకోట ట్యాంక్ బండ్కు రూ.7.05 కోట్లు, బయ్యారం చెరువుకు రూ.2.90 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది.

## గురుకులాలలో ఇంటర్ కోర్సులకు మంగళం



**ఖమ్మం - మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం ఎస్సీ గురుకులాలలో ఇంటర్ కోర్సులను రద్దు చేయడాన్ని పీడీఎస్యూకు చెందిన రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తీవ్రంగా విమర్శించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఆధ్వర్యంలో వారు జోనల్ ఆఫీసును కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు విద్యను భరించలేని దళిత విద్యార్థులకు ఎస్సీ గురుకులాలే ఆశ్రయం అని, ఇప్పుడు అక్కడ ఇంటర్ కోర్సులను నిలిపివేయడం అన్యాయమని వారు మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 12 ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ సెక్షన్లు మూసివేసినట్లు తెలియజేశారు. వాటిలో ఎనిమిది బాలికల గురుకులాలుండటం మరింత దారుణమన్నారు. "దళిత ముఖ్యమంత్రి ఉన్న రాష్ట్రంలో దళిత విద్యార్థుల హక్కులు హరించడం విడ్డూరం. ఇంటర్ సెక్షన్లు పునరుద్ధరించకపోతే విద్యార్థి ఉద్యమాలు తప్పవు," అని వెంకటేష్, లక్ష్మణ్ హెచ్చరించారు. అడ్మిషన్ ప్రక్రియ మే 20తో ముగియనున్న నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే సెక్షన్లు పునరుద్ధరించి, ఆన్లైన్ అడ్మిషన్ల గడువును రెండు వారాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ నాయకులు యశ్వంత్, ప్రసాద్, పేరాల వెంకటేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్నెస్ తప్పనిసరి



**భద్రాద్రి కొత్తగూడెం, మే 20 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా కార్యాలయంలో మంగళవారం వివిధ స్కూల్ బస్సుల డ్రైవర్లకు బస్సు ఫిట్నెస్, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ వాహనం నడిపే ముందు ఫిట్నెస్ చెక్ చేసిన తర్వాతనే పిల్లలను బస్సులలో ఆహ్వానించాలని, ప్రతి వాహనానికి అటెండెంట్ ఉండాలని, ప్రతి నెల డ్రైవరు తమ ఆరోగ్యం చెక్ అప్ చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, చట్ట ప్రకారం నడుచుకోవాలని, స్కూల్ యాజమాన్యాలు, డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా స్కూల్ బస్సు పాటించవలసిన నియమాల గురించి కరపత్రాలు విడుదల చేశారు.

## కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్లను రద్దు చేయాలి



**ఇల్లెందు, మహా:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల పిలుపుమేరకు మంగళవారం ఇల్లెందులో కొత్తబస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి ఎస్.వి.నబి, టియుసిఐ ఇల్లెందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను, ప్రైవేటీకరణను ఆపాలని, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, స్కీం వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని, అసంఘటితరంగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్, తొగర సామెల్, రామిశెట్టి నరసింహారావు, టియుఎంం చారి, సిఐటియు జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ, టియుసిఐ జిల్లా నాయకులు కే.వీరన్న, వి.గురునాథం, బి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయానికి జాతీయ గౌరవ యాత్ర

- శాంతియుత దేశభక్తి కోసమే తిరంగా యాత్రలు
- ఒక్క జెండా కింద ఒక్కటై ముందుకు పోదాం
- భావోద్వేగాలకు లోనుకాక శాంతిని పాటిద్దాం
- భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి



**ఖమ్మం, మహా:** "జాతీయ పతాకం కింద మనమందరం ఒక్కటే... భావోద్వేగాలకు కాదు, దేశ భద్రతకు మద్దతుగా నిలబడే సమయం ఇది" అని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలకు ప్రత్యేక సందేశమిస్తూ, దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగా ర్యాలీల పట్ల తన స్పందన తెలియజేశారు. ఆపరేషన్ సింధూరి విజయోత్సవాల నేపథ్యంలో, దేశం నలుమూలలలో నిర్వహిస్తున్న తిరంగా యాత్రలు దేశభక్తికి నిదర్శనంగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. "ఇవీ కేవలం ఊరేగింపులు కాదు... మన దేశ గౌరవానికి జాతీయ పతాకానికి మనం అంకితమయ్యే తర్పణ యాత్రలు," అని విశ్లేషించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల గౌరవార్థంగా నిర్వహిస్తున్న ఈ యాత్రలు, ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉన్నదని ఆయన వివరించారు. "తిరంగా కింద మనకు మత భేదం లేదు. భాషా పరమైన విచ్ఛిన్నత లేదు. ఒక్కటిగా మలచిన త్రివర్ణ పతాకం మనందరికీ సమానమే. అలాంటి పతాకాన్ని చాటే యాత్రలు మనసులను కలిపే వేదికలుగా మారాలి" అని పేర్కొన్నారు. ఖమ్మంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో కొన్ని చిన్నపాటి సంఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో, వాటిని పెద్దదిగా చూస్తూ రాజకీయం చేయడం బాధాకరమని ఆయన విమర్శించారు. "ఇలాంటి కార్యక్రమాల్లో కొన్ని చిదురు సంఘటనలు సహజం. వాటిని బాధ్యతగా పరిశీలించాలి. తప్పులను సరిదిద్దుకోవాలి. దేశం కోసం పని చేయడం అంటే పతాకాన్ని చేతబట్టి అరవడం కాదు. అదే సమయంలో చట్టాలను గౌరవించకపోవడం క్షమించదగినది కాదని పొంగులేటి స్పష్టం చేశారు. "చట్టాలు మనకు రక్ష. అవి భద్రతకు ఆధారం. శాంతిని భంగపరిచే ఎటువంటి చర్యలకైనా కఠిన చర్యలు తప్పవు. కానీ ప్రజలుగా మన బాధ్యత... ఉద్వేగాలకు లోనుకాకుండా, శాంతిని పరిరక్షించడమే," అని వివరించారు. "మన ఖమ్మం జిల్లా శాంతికి మార్గదర్శకంగా నిలవాలి. ఒక జిల్లాలోని ప్రజలు సామరస్యంగా పాల్గొంటే అది రాష్ట్రానికి ఉదాహరణ అవుతుంది. మన ప్రవర్తనతో ఒక శాంతియుత ఉద్యమానికి బీజం వేయవచ్చు అని పేర్కొన్నారు.

## రాజ్యాంగ రక్షణ సదస్సుకు భారీగా తరలి రండి



**ఇల్లెందు, మహా:** భారత రాజ్యాంగంపై మనువాదులు చేసే కుట్రలను తిప్పి కొట్టడానికి భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు పేరిట ఈనెల 25న భద్రాచలం పట్టణంలో జరిగే సదస్సుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు భారీగా తరలిరావాలని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఇల్లందు పట్టణంలో సింగరేణి గ్రౌండ్ లో ఇల్లందు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, భద్రాచలం నియోజకవర్గ నాయకులు రుంజా సుమన్ లతో కలిసి పాల్గొని రాజ్యాంగ పరిరక్షణ సదస్సు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ అద్దంకి దయాకర్ కు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు దీనిలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బల్లెం లక్ష్మణ్, సందా ప్రవీణ్, పట్టణ కార్యదర్శి అబ్బారి సునీల్, నాయకులు మేడిపల్లి బాబురావు, అంబటి కొండలరావు, పిల్లి బాబురావు, వేమూరి రాజు, గుండమల్ల నాగేంద్రం, దేవీ నాగేశ్వరరావు,

FOLLOW: @ANNTELUGU
21-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ప్రశ్నించేది ఎర్రజెండానే..

## సంపదంతా కార్పొరేట్ చేతుల్లోకే.. భూమి నుంచి దూరమవుతున్న రైతు

## కూలిగా మారుతున్న కర్షకుడు.. సుందరయ్య వర్ధంతి సభలో "జాన్ వెస్లీ"

**తల్లాడ మహా :** భూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరికి భూమి పైన హక్కు ఉండాలి కదా? విద్య,వైద్యం వ్యాపారంగా మార్చింది ఎవరు? సంపదంత కొంత మంది చెంతనే ఉండటానికి కారకులు ఎవరు? భూమిని రైతు నుంచి దూరం చేస్తున్నది ఎవరు?ఇలా ఎవడబ్బ జాగీర్ అని ప్రశ్నించేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో జరిగిన 40 వర్ధంతి సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత అన్ని రకాల అసమానతలు నిర్మూలించడానికి మార్క్ స్ట్ భావాలకు ఆకర్షితుడై వ్యవస్థ మార్పు కోసం దక్షిణ భారతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన నేత, భారత కమ్యూనిస్టు ఉద్యమ సారధి,తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, కుల నిర్మూలన వ్యవస్థ, వ్యవసాయ కార్మిక సంఘ స్థాపకుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎంత వరకు ఆదర్శమని ఆయన అన్నారు. కార్మికుడి కన్నీటిలో,పేదవాడి ఆకలి మంటలో తోడుగా,నీడగా ఉండేది ఎర్రజెండా మాత్రమే అని గుర్తు చేశారు. సుమారు 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో విద్య,వైద్యం పేదవాడికి ఒకరకంగా, ధనవంతుడికి మరోరకంగా ఎందుకు అందుతుందని ఆయన ప్రశ్నించారు.విద్య,వైద్యం ఉచితంగా ప్రతి ఒక్కరికి సమానంగా అందించడమే సిపిఎం పార్టీ లక్ష్యం అని ఆయన అన్నారు. భూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరికి భూమి మీద హక్కు ఉంటుందని కానీ నేడు పాలకుల నిర్ణయాల వల్ల భూమి అంతా కొంతమంది కార్పొరేట్ వ్యవస్థ చేతిలో కీలుబొమ్మగా మారుతుందని, దీంతో పంట పండించాల్సిన రైతు అదే భూమిలో కూలీగా మారుతున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికం,అసమానతలు, అణిచివేతలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని,ఎన్ని ఆటంకాలు,అవాంతరాలు ఎదురైనా ఎర్రజెండాను వదలబోమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు తాత భాస్కరరావు,కళ్యాణ వెంకటేశ్వరరావు, చలమాల విఠల్,మాచర్ల భారతి,సత్యనారాయణరెడ్డి,కట్టా దర్గయ్య, అయినాల రామలింగేశ్వరరావు,పామర్తి సత్యం అభిమానులు కార్యకర్తలు ఉన్నారు.




## జూలూరుపాడు నూతన తహసీల్దార్ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సీనియర్స్

**జూలూరుపాడు మే, 20 (మహా ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తూమాటి శ్రీనివాస్ ని ఇదే విదంగా మండల అధికారులు ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి ని, మండల ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ సతీష్ ని జూలూరుపాడు మండల ప్రెస్ క్లబ్ సీనియర్స్ బృందం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు, మండలంలోని ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సీనియర్స్ అధ్యక్షులు కొలిపాక చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ సబ్బతి శివమూర్తి, గౌరవ సలహాదారులు గుండా సత్యనారాయణ, బాపట్ల మురళి, సంఘం నాగరాజు, ఉపాధ్యక్షులు పుల్లారావు, కార్యదర్శి చాపల మడుగు నరసింహారావు, దిలీప్, గోగుల వెంకటేశ్వర్లు,బుడెన్ పాషా, ఉసికెల రమేష్, జస్వంత్, కాశీ మల్ల సురేష్, పాల్గొన్నారు.



## సింగరేణి భవిష్యత్తుకు యువతరం అధికారులు బాసటగా నిలవాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మే 20 (మహ):** సింగరేణి సంస్థలో రానున్న మూడేళ్లలో అనుభవజ్ఞులైన సీనియర్ అధికారులు పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో యువ సింగరేణి అధికారులు ఇప్పటి నుండే సంస్థ ఆర్థిక స్థితిగతులు, భవిష్యత్తు ప్రణాళికలు, వ్యాపార విస్తరణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలని, సంస్థ భవిష్యత్తుకు బాసటగా నిలవాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరాం పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ చరిత్రలో తొలిసారిగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న ద్వితీయ, తృతీయ శ్రేణి అధికారులైన మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లతో ఆయన మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కర్తవ్య ప్రబోధం చేశారు. అన్ని ఏరియాల నుండి వివిధ విభాగాలకు చెందిన సుమారు 762 మంది ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఛైర్మన్ తో పాటు సంస్థ డైరెక్టర్లు వివిధ విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.




## జూన్‌లో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీకి ఏర్పాట్లు

**నేలకొండపల్లి, మే 20 మహా:** వర్షాకాలంలో వరదలు..ప్రకృతి విపత్తులను దృష్టిలో ఉంచుకుని...మూడు నెలలకు అందించే సన్న బియ్యం ను జూన్ లో అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాల పై అధికారులు క్షేత్ర స్థాయిలో ఆరా తీస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్ని రేషన్కార్డులు ఉన్నాయి. నెలకు ఎంత అవసరం ... మూడు నెలలకు ఎన్ని బియ్యం అవసరం....మే నెలలో పంపిణీ చేసిన తరువాత ఇంకా ఎంత స్టాకు ఉంటుంది అనే విషయాల పె వివరాలు సేకరిస్తున్నారు. స్టేజి 1, స్టేజి 2 గోధుమల్లో నిల్వాలపై ప్రత్యేక దృష్టి సారించారు. వీటి ఆధారంగానే జూన్ జూలై ఆగస్టు నెలలకు సంబంధించిన దేశం కోటాను ఊర్లోనే పంపిణీ చేశాల ప్రణాళిక తయారు చేస్తున్నారు. ములుగుతున్న దొడ్డిబియ్యం మొన్నటి వరకు పంపిణీ చేసిన ఒక్కసారిగా నిలిపివేయడంతో ఎక్కడ స్టాక్ అక్కడే విడిచిపోయింది. జిల్లాలోని వివిధ రేషన్ దుకాణాలలో 1000 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం రేషన్ దుకాణాల్లో మండల ములుగుతున్నాయి. వీటి వారం ఎప్పుడు తప్పించుకోవాలని ఇటు డీలర్లు అటు సివిల్ సప్లై అధికారులు వేచి చూస్తున్నారు. కానీ వీటికి మోక్షం కలగడం లేదు... స్టాకు వలన వివిధ రకాల పురుగులు వస్తుండడంతో అనాఆరోగ్యం కు గురవుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా దొడ్డు రకం బియ్యం తరలించేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## మొద్దులగూడెంలో రైతులకు అవగాహన సదస్సు

**దమ్మపేట ,మే20 మహా:** మండల పరిదిలోని మొద్దుల గూడెం గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు," కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు . అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ .మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. వానాకాలం సాగుకు సమాయత్తం కావడానికి అనుగుణంగా వేసవి దుక్కులు, రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి, మల్చు విధానం మరియు డ్రిప్ వాడడాన్ని వివరించారు. అలాగే ప్రతి ఒక్క రైతు పొలంలో ఫామ్ పాండ్ తయారు చేసుకొని నీటి సంరక్షణ చేయాలని కోరారు. కొద్ది భాగంలో మునగ మరియు సుగంధ ద్రవ్యాల పంటలను వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా శాస్త్రవేత్త డాక్టర్ పి .ఝాన్సీ రాణి మాట్లాడుతూ రసాయన ఎరువులను సిఫారసు చేసిన మేరకు వినియోగించి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని వివరించారు. జీవన ఎరువుల ప్రాముఖ్యత మరియు సేంద్రీయ ఎరువులైన పచ్చిరొట్ట పంటల గురించి వివరించారు. విత్తన రసీదులను భద్రపరచాలని అవగాహన కల్పించారు. వర్మీ కంపోస్ట్ తయారు చేసుకునే విధానం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దొడ్డా భాస్కరరావు ,బచ్చు సత్యనారాయణ, మోరంపూడి వెంకటేశ్వరరావు ,పంచాయతీ సెక్రెటరీ రాంబాబు , రైతులు, కళాశాల విద్యార్థులు వరప్రసాద్ , లోకేష్ పవన్ కుమార్ రెడ్డి, జాన్ వెస్లీ, రచన ,శృతి పాల్గొన్నారు



## ప్రతి గ్రామంలో టిడిపి గ్రామ కమిటీలు ఏర్పాటు

**కామేపల్లి,మహా:** మండల పరిధిలోని ప్రతి గ్రామంలో టిడిపి గ్రామ శాఖ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ, సీనియర్ నాయకులు పుచ్చకాయల రామకృష్ణ లు అన్నారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం, కామేపల్లి, జాస్తిపల్లి, కొత్త లింగాల గ్రామాల్లో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కమిటీ ఏర్పాటుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కామేపల్లి మండలంలో టిడిపి పార్టీ బలంగా ఉందని అన్నారు. టిడిపి కార్యకర్తలు చెక్కుచెదరకుండా ఉన్నారని, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెకేఓసి కార్మికుల బదిలీలు ఆపాలి



**ఇల్లెందు, మహా:** ఒకవైపు ఇల్లందు ను కాపాడుతాం, కార్మికుల ట్రాన్స్ఫర్లు ఆపుతామని చెప్పిన గెలిచిన సంఘాలు ఈ రోజు కార్మికులు ట్రాన్స్ఫర్ అవుతుంటే చోద్యం చూస్తున్నారనీ టి బి జి కే ఎస్ నాయకులు,జాఫర్,రంగనాథ్ లు అన్నారు.మంగళవారం వారుమాట్లాడుతూ పూసపల్లి ఓ సి ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ వచ్చిన తరువాత కొత్త ఓ సి లో తమకు భవిష్యత్ ఉంటుందని, ఇక ట్రాన్సఫర్ లు లేకుండా ఉంటాయని కార్మికులు భావించారనీ అన్నారు. గెలిచిన సంఘాలు నాయకులు కూడా ఒక్క కార్మికుడిని ఇక్కడినుండి ట్రాన్స్ఫర్ కానివ్వమని చెప్పటంతో భరోసాగా ఉన్నారనీ,కానీ యాజమాన్యం మాత్రం డిప్యూటెషన్ అంటూ వంద కిలోమీటర్ల దూరం పంపటం, అందునా పాఠశాలలు ప్రారంభం కానున్న తరుణంలో ఇలా చేయటం ఎంతవరకు న్యాయమని కార్మికులు వాపోతున్నారు. కొంతమంది సీనియర్ కార్మికులు మాకు ట్రాన్స్ఫర్ ఇవ్వండి అని అడుగుతున్నా వారిని పక్కన పెట్టీ డిప్యూ టెషన్ ఇవ్వడమేమిటి ప్రశ్నించారు. సీనియారిటీని కాదని ప్రొటెక్టెడ్ వర్క్ మెన్ అని కొంతమంది జూనియర్ కార్మికులను అప్పటికప్పుడు జి ఎం స్ట్రక్చర్ కమిటీలో పేర్లు పెట్టించి వారిని ఆపే ప్రయత్నం కార్మిక ద్రోహమేనని, ఇది కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసినట్లే నని అన్నారు.ఒక వైపు సింగరేణి చైర్మెన్ పారదర్శకంగా ట్రాన్స్ఫర్ చేయాలని చెపుతుంటే కొందరి ట్రాన్స్ఫర్లు ఆపడానికి అడ్డదారుల్లో కార్మికసంఘాలు ప్రయత్నం చేయటం హేయమైన చర్య అని దీనిని టి బి జి కే ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. ప్రొటెక్టెడ్ వర్క్మెన్ కు కూడా కొన్ని గైడ్ లైన్స్ ఉన్నాయని, వాటిని పాటించాలని లేదంటే కార్మికుల పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు. ట్రాన్స్ఫర్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాల్సిన బాధ్యత ఏరియా అధికారులపై ఉందని అవినీతికి ఆస్కారం లేకుండా ఏరియా గౌరవాన్ని కాపాడాలని టి బి జి కే ఎస్ కోరుతుందని తెలిపారు.

## కార్మికులశ్రమనుబడా పారిశ్రామిక సంస్థలకుదోచి పెడుతున్న మోడి ప్రభుత్వం




**ఇల్లెందు, మహా:** సింగరేణి లో మంగళ వారం జరగనున్న దేశవ్యాప్త సమ్మెకు బదులుగా అన్ని గనులపై కేఓసి, జేకెఓసి, ఏరియా వర్క్ షాప్, ఎస్ అండ్ పీసీ, సిహెచ్పి లలో కార్మికుల నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రొటెస్ట్ డే నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్,ఐఎన్టీయుసి భుక్యా నాగేశ్వరరావు, ఐఎఫ్టియు భయ్యా వరప్రసాద్, సిఐటియు సిరాజ్ అహ్మద్ టిబిజికెఎస్ మహ్మద్ జాఫర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని వారు ఆరోపించారు. దీని వల్ల ఇప్పుడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు హరించిపోతాయని వారు తెలిపారు.కార్మిక చట్టాల మార్పు వల్ల సింగరేణి కి నూతన గనులు రావడం లేదని, పని గంటలు పెంచే అవకాశం ఉందని, సమ్మె చేసే హక్కు ఉండదని, నాలుగు లేబర్ కోడ్ ల వల్ల ఉన్న హక్కులు పోతాయని వారు పేర్కొన్నారు. సింగరేణి లో కొత్త గనులు వస్తేనే మనుగడ కొనసాగుతుందని, ఉద్యోగ భద్రత ఉంటుందని వారు అన్నారు.కార్మికుల శ్రమ దోపిడి ని బడా పారిశ్రామిక సంస్థలకు మోడి ప్రభుత్వం దోచి పెడుతుందని వారు విమర్శించారు ఈ నిరసన కార్యక్రమంలో నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, నూనె శ్రీనివాస్,దాట్ల వేంకటేశ్వర్లు, వీరన్న, శ్రీనివాస్ రెడ్డి, యుగేందర్, జక్కుల శ్రీనివాస్, అజ్మీరా కీషోర్, బాలు కుమార్, కొసూరి సత్యనారాయణ, మోహన్ రావు, బట్టు రవి,మేకల చంద్రశేఖర్, కాపు కృష్ణ,బొల్లేద్దుల శ్రీనివాస్, పైడి రాజు,టి బాలు, హూసేన్, పాపారావు, బొల్లమల్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్ళింటా పెను విషాదం

- కరెంట్ రూపంలో నవ వరున్ని కబళించిన మృత్యువు
- ఆనందం మధ్య ఆగిపోయిన భవిష్యత్తు జీవితం
- కొత్త పెళ్లి కూతురు జీవితం చీకటిమయం
- శోక సముద్రం లో ఇరుకుటుంబాలు
- చారవాణి ద్వారా పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే కోరం




**ఇల్లెందు, మహా:** కాళ్లపారని ఆరనేలేదు...మాడ మీద జీలకర్ర బెల్లం రాలిపోనే లేదు.... మూడుముళ్ళ బంధం పైఎన్నోఆశలతో.....భవిష్యత్తు కు బాటలు వేసుకొని సంతోషంగా జీవించాలని కన్న కలలు కల్లలు య్యాయి.విధి కరెంటు రూపంలో ఆ నూతన జంటను ఒకరోజు వ్యవధి లోనే చీకట్లోకి నెట్టి వేసింది వివాహం జరిగిన మరుసటి రోజుననే భర్త కాన రాని లోకాలకు వెళితే ఆ నవ వధువు కార్చిన కన్నీరు కారు మబ్బుల నుంచి జాలు వారుతున్నాయా అన్నట్లుగావుంది. అమ్మాయి ఇంటివద్దవివాహం...అబ్బాయి ఇంటి వద్ద రిసెప్షన్...గంటల వ్యవధిలోనే ఘోర విషాదం..నవ వరుణ్ణి కరెంట్ రూపంలో మృత్యువు కబళించిన సంఘటన మహబూబాద్ జిల్లా,ఇల్లెందు నియోజక వర్గం బయ్యారం మండలం కోడిపుంజుల తండా లో మంగళ వారం చోటు చేసుకుంది.వివరాల్లోకివెళితే మండలం లోని కోడిపుంజుల తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ బాలు,కౌసల్య ల చిన్న కుమారుడు ఇస్లావత్ నరేష్ కు,విజయవాడ సమీపంలోని కంకిపాడు గ్రామానికి చెందిన బానోత్ బాలు, శాంతి ల కూతురు జాంత్రియా తో వివాహం సోమవారం విజయవాడలో ఘనంగా జరిగింది. వివాహ అనంతరం వివాహ జంట,బంధు మిత్రులు,వరుని గ్రామం కోడిపుంజుల తండాకు చేరుకున్నారు. మంగళవారం బంధు మిత్రుల తో కలిసి పెళ్లి సంతోషాన్ని పంచుకోవడం కోసం రి సెప్షన్ ఏర్పాటు చేసారు. ఇదే సమయంలో నీళ్ళ ట్యాంక్ లో నీళ్ళు నిండు కోవడంతో నరేష్ మోటార్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ గురయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడ వున్నవారు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. సంఘటన చూసిన అతని తల్లి, తండ్రి బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వరుని తల్లి ఓరి దేవుడా నీకేం అన్యాయం చేశాం,నాకొడుకును ఎందుకు పొట్టన పెట్టుకున్నావు,కావాలంటే నన్నుతీసుకు పోక పోయావు అంటూ అతల్లి ఆర్తనాదాలు, ఏమి పాలుపోక ఆ నవ వదువు కారుస్తున్న కన్నీరు పాషాణ హృదాయాలను సైతం కదిలించి వేశాయి.అక్కడ కంట తడి పెట్టని వారులే రంటే అక్కడి దృశ్యం ఎంత హృదయ విదారకంగా ఉందో అర్థమవుతుంది.విషయం తెలిసి అగ్రామమే కాదు చుట్టుపక్కల గ్రామాలనుంచి ప్రజలుతరలి వచ్చారు. వచ్చిన ప్రతి ఒక్కరూ కంట తడి పెట్టిన వారే.

ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య తీవ్ర దిగ్భ్రాం తికి గురై ఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులను పలకరించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తాడబోయిన ప్రభాకర్, కందుకూరి ప్రదీప్, బాణోత్ వీరన్న,భూక్యా చిట్టి,బానోత్ శ్రీకాంత్,మృత దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన స్థానిక ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన పూర్తి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంస్థాగతంగా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి



**ఇల్లెందు, మహా:** కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ జిల్లా అధ్యక్షుడు వీరయ్య, శాసనసభ్యులు కోరం కనకయ్య, అబ్జర్వర్లు శ్రవణ్ కుమార్ రెడ్డి, ప్రమోద్ కుమార్లు అన్నారు. కాంగ్రెస్ సంస్థ గత సమావేశం మంగళవారం ఐతావారి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే జరిగే నష్టానికి మనమే కారుకులమ వుతామని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నామని పైరవీలు సెటిల్మెంట్లు కు అలవాటు పడితే పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలకు ఇబ్బంది లేకుండా పాత కొత్త కలయికను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు జరిగిన పొరపాట్లను సమీక్షించ ుకొని రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని ఇల్లందు నియోజక వర్గం తో పాటు పట్టణంలో బలమైన శక్తిగా తయారు చేసేందుకు ప్రణాళికలు రూపొందిం చుకోవాలని సూచించారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు




**కూసుమంచి, మే 20, మహా:** జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలో ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఎన్టీఆర్ అభిమానులు అందరూ కలిసి 30 కిలోల కేక్ ను కట్ చేశారు. అలాగే 50 కిలోల పులిహోర పంచడం జరిగింది. ఈ సందర్భంగా కూసుమంచి మండల అధ్యక్షుడు అయితగాని నవీన్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడపా శివ, మునగంటి సాయి, అరవ పెల్లి ఉదయ్, నాగరాజు, శ్రీకాంత్, మలాకి, నరేష్, కె వి బి, భాస్కర్, తుళ్లూరు భాస్కరరావు, బానోత్ మధు, కొండ సతీష్, కూసుమంచి మండల జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు వందల సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం,మహా:** జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్ముతున్నారని, 99 శాతం వరకు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, ఒక్క శాతం కూడా పొరపాట్లు జరగకుండా రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులంతా ఒకేసారి నాట్లు వేయకుండా, ప్రణాళిక ప్రకారం నాట్లు జరిగేలా చూడాలని, ప్రతి మండలం పరిధిలో ఎప్పుడు నాట్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ తయారు చేసుకోవాలని, వరియేతర పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసిన సమయంలో రికార్డులు అప్ డేట్ కాకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల అమ్మకం సమయంలో రైతులకు తప్పనిసరిగా తేది, విత్తనం వివరాలతో సహా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాలను లైసెన్స ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ సమయంలో ప్రతి రైతు దగ్గర విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఏఈఓ లకు సూచించారు. జిల్లాలో విత్తనాల షాపుల తనిఖీ షెడ్యూల్ రూపొందించాలని, ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని, ప్రతి షాపును పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సీజన్ లో జిల్లాలో పత్తి, మిర్చి వంటి పంటలు 300 నుంచి 400 ఎకరాలలో దాదాపు 100 మంది రైతులు నకిలీ విత్తనాల బాధితులయ్యారని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతుల పక్షంగానే ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పని చేస్తుందని, రైతులకు నష్టం చేకూర్చాలని ఎవరైనా వ్యాపారి భావిస్తే వారి పట్ల జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వివిధ చట్టాలను వినియోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు డీలర్లకు తెలిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించే విత్తన డీలర్ల పట్ల అనవసరపు చర్యలు అధికారుల వైపు నుంచి కూడా ఉండవని, అనవసరంగా ఇబ్బందులకు గురి చేసే ప్రక్రియ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ లేని విత్తనాల రకాలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విస్తరణ అధికారి మిర్చి, వరి, మక్క వివిధ రకాల పంటలలో ఉపయోగించకూడని విత్తనాల రకాలపై తన క్లస్టర్ పరిధిలో ప్రకటన జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవిరాణి, వెంకటేశ్వర రావు, విజయచంద్ర, సరిత, మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ రిటైలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ శాంతియుతంగా జరగాలి




**అశ్వారావుపేట, మే 20, మహా:** బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ విభాగం ఏర్పాట్లు చేపట్టింది. శాంతి భద్రతలపై అవగాహన కల్పించేందుకు స్థానిక పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు సహనం పాటించాలని, పరస్పర సహకారంతో పండుగను జరుపుకోవాలని డీఎస్పీ సూచించారు. పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మత పెద్దలు, బీజేపీ నాయకులు, సంఘ్ పరివార్‌కు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా నూతన మండల కమిటీ



**టేకులపల్లి – మహా:** టేకులపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నూతన మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షుడిగా గుడిపూడి మోహన్ రావు. ఉపాధ్యక్షుడిగా నల్లమాస శంకర్, ప్రధాన కార్యదర్శి గజ్జల రామశేఖర్, సభ్యులు కొలుకూరి శంకర్, ఆంగోతు చందులాల్, మసిపాక రామస్వామి, నెల్లూరి శ్రీను, జరుపుల గణేష్, జాటోత్ శిరీష, శివనాధుల రామారావు నూతన మండల కమిటీ ఎన్నికయ్యారు

# ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు



**టేకులపల్లి – మహా:** రాష్ట్ర ప్రభుత్వం స్కర్ట్ వారిచే రాష్ట్ర వ్యాప్తంగా వారి సబ్జెక్టులలో ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం,వెంకటేశ్వర చారి, ప్రారంభించారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్, సాయి, కృష్ణ, నరేష్ కుమార్, కవిత, రామనాథం, శ్రీనివాస్, కోఆర్డినేటర్ సంధ్య, తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్యులు అండగా ఉంటాం



**మహా భద్రాచలం:** ఆదివారం అర్ధరాత్రి జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదంలో ఇల్లందు శ్రీ ఆదిత్య సాయి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపులో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన ఇల్లందు మండలం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు కుటుంబాన్ని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్, ఆర్య వైశ్య మహా సభ తాజా మాజీ అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్ బృందం పరామర్శించారు.సుమారు రెండు కోట్ల 70 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని, వారికి ఆర్యవైశ్యులు అండగా నిలుస్తారని అన్నారు. నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలుగజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు వందనపు సత్యనారాయణ,జిల్లా ఆర్యవైశ్య నాయకులు గుడుమాసు సత్యనారాయణ ,పెనుగొండ సంతోష్,మేడిచర్ల సత్య ప్రసాద్ తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# నైజాంమోన్ని తరిమిన నెత్తుటి నేల కుర్నవల్లి..!



**తల్లాడ మహా:** దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడ్డ పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్యాణం వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య 4వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు జరుపుకుంటూ ఉంటే,తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతోన్న సమయమదని అన్నారు.తెలంగాణ గ్రామాలలో రజాకార్ల దాష్టీకాలకు అంతులేకుండా పోవడమే కాకుండా మహిళల మాన,ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిన తరుణంలో తెలంగాణ సాయుధ పోరాటం రజాకార్లకు వ్యతిరేకంగా తెర మీదకు వచ్చిందని అన్నారు.నిజాం తాబేదార్లుగా జాగీర్దార్లు,జమీందార్లు,దొరలు, దేశ్ముఖ్లు,భూస్వాములు విచ్చలవిడిగా దోపిడీ, దౌర్జన్యాలకు పాల్పడుతుంటే ప్రశ్నించడం గానీ,ఎదిరించే శక్తి లేని ప్రజలు,కష్టాలను భరిస్తూ, వెట్టి చాకిరి చేస్తూ,కన్నీళ్లను మింగుతున్న తరుణంలో పీడిత ప్రజలకు అండగా ఆంధ్రమహాసభ రూపంలో ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ప్రజలను సమాయత్త పరిచిందని,సొంతిల్లు.. సొంతూరు..అయినా అనుక్షణం భయం.. భయం. అయినవాళ్ల మధ్యనే ఉన్నా.. ఉలికిపాటు.. గుర్రపు డెక్కల చప్పుడు వింటే గుండె దడ. రజకార్ల పొలికేక విన్పిస్తే మృత్యువు ముంచుకొచ్చినట్లే అన్నట్టు జీవితమే రణరంగంలా మారిన తరుణంలో ఆంధ్ర మహాసభ – కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో అయ్యా నీ భాంచన్ దొర కాల్మొక్తా అన్న చేతులు బంధూకులు పట్టాయని,.పలుగు,పార,కారం,రోకలి,వరిసెల,బరిసె అందిందల్లా ఆడ,మగ తేడా లేకుండా అందరికి ఆయుధాలుగా మారాయని,నైజాం రాజులను తరిమికొట్టడానికి ప్రత్యేక ఉద్యమ బలగాలు తయారయ్యాయని అన్నారు.మహోన్నత చరిత్ర కలిగిన రైతాంగ సాయుధ పోరాటంలో తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానిది ప్రత్యేక స్థానం అని ఆయన గుర్తు చేశారు.ఇక్కడ రాజుకున్న నిప్పు.. కుర్నవల్లి కేంద్రంగా చుట్టుపక్కల పది గ్రామాలకు పాకిందని,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పురుషులతో సమానంగా మహిళలు పాల్గొని తమ వారికి అండగా నిలిచి భూమి,భుక్తి,విముక్తి కోసం పోరాటాలు జరిపారని,పోరాటంలో అనేక కష్టాలను ఎదుర్కొని అజ్ఞాతంలో గడిపిన చరిత్ర కుర్నవల్లి వాసులదని ఆయన తెలియజేశారు.నిజాం నవాబు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా రజకార్లతో పోరాడి అమరులైన వారిలో కుర్నవల్లి గ్రామానికి చెందిన కొలికొండ రాఘవయ్య,బోడేపూడి బసవయ్య, బోడెపూడి సూరయ్య,బోడెపూడి శేషయ్య, బోడేపూడి పురుషోత్తం,బోడెపూడి పుల్లయ్య, కట్టా వెంకటేశ్వర్లు,కట్టా గోపయ్య, బత్తుల సుబ్బయ్య,షేక్ ఉమ్మర్ సాహెబ్, ఈలప్రోలు గోపయ్యలు ముఖ్యులని, జీవితంమే రణరంగంగా మారిన తరుణంలో ఆంధ్ర మహాసభ పేరుతో కమ్యూనిస్ట్ పార్టీ ఇచ్చిన పిలుపుతో వీరంతా సంఘంగా ఏర్పడి ముందుకు సాగారని, ఉద్యమకారులను ఐచివేయడానికి నాడు రజాకార్లు గ్రామంలో తాగునీటి సౌకర్యం కోసం బావిని తవ్వుకుని(నేడు మిలిటరీ బావి)నివాసం ఏర్పాటు చేసుకున్న ఆనవాళ్లు నేటికీ ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.దీంతో సంఘ సభ్యులంతా ఆంధ్రప్రాంతంలోని ఉమ్మడి దేవరపల్లిలో క్యాంప్ ను ఏర్పాటు చేసుకుని ఉద్యమాన్ని ఉద్ధృతం చేశారని,సంఘ సభ్యుల పై నిజాం తొత్తులు దాడులకు గూండాలను ప్రయోగించిన,అక్రమ కేసులు బనాయించిన,జైలుకు పంపిన సంఘ సభ్యులు మాత్రం వెనుకడుగు వేయకుండా ఉద్యమం నడిపారని అన్నారు.ఇక దెబ్బకు దెబ్బ తప్పదని నిర్ణయించి నిజాం రాజులకు ఎదురు తిరిగి నైజాం రాజులను తరిమికొట్టడానికి ప్రత్యేక ఉద్యమ బలగాలుగా నడుం బిగించి ముందుకు సాగారని,ఆ పోరాటంలో కొలికొండ రాఘవయ్య,కట్టా వెంకటేశ్వర్లు అరెస్ట్ అయి మద్రాసు రాష్ట్రంలోని కడలూరు జైలులో జరిగిన ఎదురుకాల్పుల్లో కట్టా వెంకటేశ్వర్లు తల వెంట్రుకలను దూసుకుంటూ వెళ్ళిన తుపాకీ గుండు కొలుకొండ రాఘవయ్య గుండెలను తాకి వీరమరణం పొందాడని తెలియజేశారు.

## ఎస్.బి.ఐ ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న మేనేజర్ ప్రవీణ్ కుమార్




**టేకులపల్లి – మహా:** టేకులపల్లి మండలం కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న రీజినల్ మేనేజర్ సత్యనారాయణ. ఎస్బిఐ మేనేజర్ ప్రవీణ్ కుమార్ అందజేశారు. గత సంవత్సరం జేత్రంతండ గ్రామానికి చెందిన కేలోత్ నరేష్, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో తన చేయి కోల్పోవాల్సి వచ్చింది వారికి ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ వెయ్యి రూపాయలు కట్టి ఉన్నారు ఎస్బిఐ ఇన్సూరెన్స్ పదిలక్షలు చెక్కును బ్యాంకు సిబ్బంది అందించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ... ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్ ్స కట్టడం వలన ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే తధాంతరం కుటుంబానికి భరోసా అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ జె.మురళి, సీఎం సేల్ రమేష్, సి ఎస్ ఎం రాళ్లబండి కిరణ్ కుమార్ రెడ్డి, బిడియం పి జంపయ్య ,కృష్ణ, బిచ్చు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకు అందడం లేదు



**తల్లాడ, 20, మే (మహా):** స్థానిక కాంగ్రెస్ నాయకుల ఒంటెద్దు పోకడలతో పార్టీ కోసం పని చేసిన వారిని పక్కన పెట్టి, పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికి పథకాలు అందజేస్తున్నారని, పార్టీలో పని చేసిన వారిని, గుర్తించి పథకాలు అందజేయాలని వినతిపత్రంలో మున్నూరు కాపు సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామస్తులు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు కాపా సుధాకర్ కు వినతి పత్రం సమర్పించారు, సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పార్టీలు ఎవరు పనిచేశారు, ఎవరు పార్టీకి ద్రోహం చేశారు. అనేది తనకు తెలుసు నాని పార్టీలో పని చేసిన వారికి న్యాయం చేస్తాను, అని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, నాయిని నాగేశ్వరరావు, బత్తిని కోటేశ్వరరావు, దేవబత్తిని సీతారాములు, పాశం వాసు, ఎర్రబోలు రమేష్, పవన్, సతీష్ సత్యనారాయణ, పాలగాని నాగేష్, తోట విష్ణు, బత్తిని నరసింహారావు, నాయిని కిరణ్ తదితరులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**మహా భద్రాచలం:** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక, ప్రజా,వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు భద్రాచలంలో సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు నాయకులు గడ్డం స్వామి లు మాట్లాడుతూ,కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మికుల ఉద్యోగుల పొట్ట కొట్టే నిర్ణయాలు చేస్తోందని, ఇప్పుడున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.




## పాలియేటివ్ కేర్ సెంటర్‌ను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



**ఖమ్మం – మహా:** ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని వయోవృద్ధుల పాలియేటివ్ కేర్ సెంటర్‌ను జిల్లా వైద్యాధికారి డా. బి. కళావతి బాయి ఆకస్మికంగా సందర్శించి పర్యవేక్షించారు. క్యాన్సర్ బాధిత మహిళల వార్డులకూ వెళ్లి పేషంట్ల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పాలియేటివ్ కేర్ సెంటర్‌లో పనిచేస్తున్న డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది సేవలు దేవతలు చేసే సేవలతో సమానమని ఆమె పేర్కొన్నారు. ఇంటి వద్ద శాశ్వత వ్యాధులతో బాధపడే వ్యక్తులని చూసుకోవడం కుటుంబ సభ్యులకు మానసికంగా భారంగా మారుతుందని, అందుకే ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. పేషంట్లు వైద్యుల సలహాలు పాటిస్తూ, శారీరక–మానసిక ఉపశమనం పొందుతూ జీవితాన్ని సుఖంగా గడిపే అవకాశముందని వివరించారు. కుటుంబ సభ్యులు వైద్య సిబ్బందితో నిరంతరం సంప్రదిస్తూ అవసరమైన సమాచారం తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమలతతో కలిసి పేషంట్ల సంరక్షణ పై చర్చించారు. డయాగ్నొస్టిక్ హబ్ సేవలను సమీక్షించారు. క్యాన్సర్, షుగర్, బిపి వంటి వ్యాధుల నివారణకు నిరంతర పరిశీలన అవసరమని, 35 ఏళ్లు దాటిన కేర్ టేకర్లు కూడా పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇన్‌పేషంట్ల రిజిస్టర్, సిబ్బంది హాజరు వివరాలు, వైద్య సేవల నిర్వహణపై సమీక్షించారు.

## పవర్ లిఫ్టర్ వంశీకి ఐఎంఏ ఆర్థిక సహాయం

**మహా భద్రాచలం:** ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీకి భద్రాచలం ఐఎంఏ లో ఉన్న వైద్యులు రు.80 వేలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. మే 5నుండి 12 వరకు ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో జరిగిన అంతర్జాతీయ ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మోడెం వంశి ఇరవై దేశాలతో పోటీపడి, మన భారతదేశానికి బంగారు పతకాలు సాధించడమే కాకుండా, స్ట్రాంగ్ మెన్ టైటిల్ని కూడా సాధించడం జరిగింది.ఇది వరకు గెలుచుకున్న రెండూ అంతర్జాతీయ పోటీల పతకాలు తో బాటుగా ఇప్పుడు గెలుచుకున్నది మూడోవ అంతర్జాతీయ పోటీల పతకం . అయితే ఈ పోటీలకు, ఎంపికైన క్రీడాకారుడు పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియాకు ఎంట్రీ ఫీజు నిమిత్తం 80,000 రూపాయలు చెల్లించవలసి ఉండగా, నిరుపేద గిరిజనుడు అయిన మోడెం వంశీ కి భద్రాచలంలోని ఐఎంఏ లో ఉన్న డాక్టర్లు అందరూ కలిసి ఈ ఫీజు మొత్తాన్ని చెల్లించడం జరిగింది. గతంలో కూడా డాక్టర్లందరూ కలిసి మోడెం వంశీని సౌత్ ఆఫ్రికా సన్ సిటీ లో జరిగిన పోటీలకు వెళ్లేటప్పుడు కూడా ఇబ్బంది పడుతున్న విషయాన్నీ గుర్తించి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.





# మెడికల్ మాఫియా మాయాజాలం

**ఖమ్మం - మహా:** భారతదేశంలో ఆరోగ్యాన్ని కార్పొరేట్ లాభాలకే మించిపోయిన మానవహక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. అయితే ఖమ్మం వంటి పట్టణాల్లో మెడికల్ మాఫియా విచ్చలవిడిగా తలెత్తిన తీరును పరిశీలిస్తే, ప్రజారోగ్యాన్ని నిర్వాకానికి గురిచేస్తున్న అవినీతి మోకాలేసినవిధంగా కనిపిస్తోంది. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టానికి తూట్లు పొడుస్తూ, లైసెన్స్ లేకుండా మందుల షాపులు నడిపిస్తూ, రేకుల షెడ్‌లలో మందుల నిల్వలు వేసుకుంటూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ఇది కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, ప్రజల ప్రాణాలతో చెలగాటం. ఇందులో అధికారులు, యూనియన్ నేతల అండదండలు మరింత భయంకరమైన అవినీతిని బయటపెడుతున్నాయి. ఈ వ్యవస్థపై సమగ్ర దర్యాప్తు అవసరం. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు మౌనంగా ఉంది అనే ప్రశ్న కీలకంగా మారుతోంది. అవినీతికి అడ్డుకట్ట వేసే చట్టమే లక్ష్యంగా మలుచుకున్న 'డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం-1940', తెలంగాణ రాష్ట్రంలో అమలులో ఉన్నా, దాని అమలులో భాగస్వాములైన అధికారులే చట్టాన్ని నీరుగార్చే స్థితికి తీసుకొచ్చారు. ఖమ్మం జిల్లా ఈ విపరీతాన్ని బయటపెడుతున్న అద్భుత ఉదాహరణగా నిలుస్తోంది.ఖమ్మం నగరంలోని ఓ రహస్య నివాస భవనంలో 2015 నుంచే హొూల్‌సేల్ మందుల వ్యాపారం జరుగుతోంది. ఇక్కడ నాన్నా బోర్డు లేదు, లైసెన్స్ గడువు కూడా 2025 మార్చి 21న ముగిసిపోయింది. ఏకంగా 25న అధికారికంగా రద్దయినా, ఇప్పటికీ వ్యాపారం కొనసాగుతోంది. ఇదంతా డ్రగ్ కంట్రోల్ శాఖ కళ్లు మూసుకున్న తీరునే సూచిస్తోంది. ఇది చట్ట వ్యతిరేక చర్య మాత్రమే కాదు, నేరపూరితమైన చర్య. మందుల సరఫరా మీద ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరో షాక్ ఏమిటంటే... ఖమ్మంలోనే మరో మెడికల్ రిటైల్ షాప్ 2025 మార్చి 7న లైసెన్స్ రద్దైనప్పటికీ ఇంకా నడుస్తూనే ఉంది. దీని గురించి తెలుసుకుంటూ నివేదిస్తే అధికారుల నోరు మూసుకుపోతోంది. ఇదే కాదు, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు ఏర్పాటు చేసిన జన ఔషధ నిలయాల లైసెన్స్‌లు కూడా గడువు పూర్తయినా పునరుద్ధరించకుండా నడుస్తున్నాయి. ఈ వ్యవస్థ మొత్తం మాఫియా ధోరణిలో పని చేస్తోందని అనిపిస్తోంది. ఖమ్మం పరిధిలోని కొన్ని మెడికల్ షాపులు సర్కార్ అనుమతి లేకుండా రేకుల షెడ్‌లలో నడుస్తున్నాయి. చుట్టూ శుభ్రత లేకుండా, ఏ భద్రతా ప్రమాణాలు పాటించకుండా, ప్రమాదకర ఔషధాలను నిల్వ చేస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న తీరును చూస్తే, ఇది మరెంతో ప్రమాదకరమైన వ్యవస్థగా మారినట్లు తెలుస్తోంది. రిక్తమైన భద్రత, ఫార్మసీ లైసెన్స్ లేకుండా పిచ్చిదారులకు, చిన్నారులకు అవసరమైన మందులు ఇక్కడ విక్రయమవుతున్నాయని సమాచారం. ఔషధ వ్యాపారానికి చట్టపరంగా మూడు ముఖ్యమైన లైసెన్సులు ఉన్నాయి: తయారీ లైసెన్స్, హొూల్‌సేల్ లైసెన్స్, రిటైల్ లైసెన్స్. అయితే ప్రస్తుత ఖమ్మం పరిస్థితిలో ఈ లైసెన్సుల గురించి మరిచిపోయినట్లు ఉంది. తగిన విస్తీర్ణం, ఫార్మసిస్ట్ నిబంధనలు, గిడుగు లేకుండా వ్యాపారం నడిపే షాపులు పరిశీలనలో బట్టబయలయ్యాయి.

## యూనియన్ల ముసుగులో మాఫియా రాజ్యం

ఈ మొత్తం వ్యవస్థ వెనుక మెడికల్ యూనియన్ల నేతల ప్రమేయం ఉంది అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొంతమంది యూనియన్ నేతలు తాము ఫార్మసిస్ట్ అని చెప్పి ఇతరులకు అక్రమంగా షాపులు నడిపేలా అవకాశం కల్పిస్తున్నారని ఆరోపణలు. దీంతో డ్రగ్ కంట్రోల్ అధికారుల నుంచి జిల్లా స్థాయి వరకు వారికే వంతపడి వ్యవస్థ నడుస్తోందన్న వాదనలు ఊగిపోతున్నాయి. ప్రజా ఆరోగ్యానికి సంబంధించి ఇంతటి చట్టాలున్నా, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతున్నదేనా? ఓ ఇంట్లో హొూల్‌సేల్ వ్యాపారం జరిగితే, ఒక రిటైల్ షాప్ రద్దైన లైసెన్సుతో నడిస్తే పౌరుల ప్రాణాలు ఎవరి చేతిలో? ప్రభుత్వం దీనిపై కఠిన చర్యలు తీసుకోకపోతే, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం పూర్తిగా తొలగిపోతుందనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ఒక్కో దుకాణం వెనుక నేరాల చెరటి. మెడికల్ మాఫియా ఫార్మసీ నిబంధనలను పాతాళంలోకి నెట్టేస్తోంది. ఇప్పుడు అయినా ప్రభుత్వ యంత్రాంగం మేలుకొని, డ్రగ్ కంట్రోల్ శాఖను బాధ్యతతో పునఃస్థాపించాలి. లైసెన్సులు లేని షాపులు వెంటనే మూయించాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాల్సిన సమయం ఇది.

08
FOLLOW: @ANNTELUGU
21-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**నేలకొండపల్లి, మే 20 మహా:** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించిన ఆర్థిక సహాయం ను అందించారు. మండలం లోని వివిధ గ్రామాలలో మొత్తం 10 మంది ఇటీవల మృతి చెందారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు...మంత్రి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. ఆ కుటుంబాలకు అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, రాయపూడి నవీన్, హనుమంతరావు, నల్లాని మల్లిఖార్జున్రావు, యం. వెంకన్న, కడియాల నరేష్, ఖాజామియా, ముత్తయ్య, మారగాని అంజయ్య, యడవల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణకు హాజరు తప్పనిసరి



**నేలకొండపల్లి, మే 20 మహా:** ఉపాధ్యాయుల కు నిర్వహిస్తున్న శిక్షణ కు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఐదు రోజుల పాటు నిర్వహించే ఉపాధ్యాయుల శిక్షణ కు ఖచ్చితంగా హాజరు కావాల్సిందేనని అన్నారు. శిక్షణ పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని..వివరణ సంతృప్తికరంగా లేకుంటే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 2,500 మంది " ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు వివిధ అంశాల పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించేందుకు శిక్షణ లో పలు అంశాలను వివరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, రిసోర్స్ పర్సన్' ఇటిక్యాల సురేష్. వివిధ ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు టి.వెంగళరావు, టి.గురవయ్య, కె.గోవిందరావు, మేరే వీరబాబు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## సైనికుల వీరత్వానికి నివాళిగా తిరంగా యాత్ర

**అశ్వారావుపేట, మే 20, మహా:** దేశ రక్షణలో భారత సైన్యం ప్రదర్శించిన అపూర్వ శౌర్యానికి గుర్తుగా అశ్వారావుపేటలో తిరంగా యాత్ర చేపట్టనున్నారు. పాకిస్తాన్‌లో ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విజయవంతంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకుని జవాన్ల త్యాగానికి నివాళిగా ఈ యాత్ర నిర్వహించనున్నట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మెట్ట వెంకటేష్ తెలిపారు. ఈ నెల 21వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటలకు రింగ్ రోడ్ సెంటర్ నుంచి ర్యాలీ ప్రారంభమై, పొట్టి శ్రీరాములు రోడ్, గాంధీ బొమ్మ సెంటర్, భగత్ సింగ్ సెంటర్ మీదుగా తిరిగి రింగ్ రోడ్ వద్ద ముగుస్తుందని వివరించారు. ఈ యాత్రలో రాజకీయ గుర్తింపు లేకుండా ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకం తో పాల్గొనాలని, ఫ్లెక్సీలు, జెండాలు, కండువాలు, ప్లకార్డులకు తావు ఉండదని స్పష్టం చేశారు. దేశభక్తి భావంతో ప్రతి ఒక్కరూ పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఐదుగురు మావోయిస్టులు అరెస్ట్



**భద్రాచలం , మహా:** ఛత్తీస్గఢ్ గడ్చిరోలి జిల్లాలోని లాహెరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బినాగుండా ప్రాంతంలో పోలీసులు ఐదుగురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ కాబడిన మావోయిస్టులలో ఒక డి వి సి ఎం సభ్యుడు, ఒక ఏ సి ఎం సభ్యునితో పాటు ముగ్గురు ప్లాటూన్ సభ్యులు ఉండగా వీరిపై రు. 36 లక్షలు రివార్డ్ ఉన్నట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి ఎస్ ఎల్ ఆర్ ఒకటి, రెండు 303 రైఫిల్స్, 3 సింగిల్ షాట్ రైఫిల్స్, రెండు బర్మార్ తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. 2022 సంవత్సరం నుండి నేటి వరకు గడ్చిరోలి జిల్లాలో 103 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.



## రావినూతలలో ఎన్టీఆర్ జయంతి




**బోనకల్లు, మహా:** బోనకల్లు మండలంలోని రావినూతల గ్రామంలో దివంగత మహానేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావు జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నందమూరి యువసేన రావినూతల శ్రద్ధాభివందనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా గ్రామంలోని యువత పెద్దఎత్తున పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ సేవలు, సినిమాల ప్రభావం, సామాజిక న్యాయ పరిరక్షణలో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేస్తూ నాయకులు ప్రసంగించారు. ఈ వేడు కలను విజయ వంతంగా నిర్వహించిన నందమూరి యువసేన సభ్యులు: వట్టికొండ కార్తీక్, జగదీష్, లోకేశ్, నవీన్, సైదులు, బాణావోతు దినేష్, సుధీర్, గుగులోత్ యశ్వంత్, కొమ్మినేని దినేష్, బాణావోతు గౌతమ్‌లు ప్రత్యేకంగా కృషి చేశారు.



## ప్రజాసమస్యల పరిష్కారానికే పదవులని నిరూపించిన నేత సుందయ్య

**కారేపల్లి, మహా:** పదవులు ప్రజాసమస్యల పరిష్కారానికే అని నిరూపించిన మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. సోమవారం రాత్రి చీమలపాడులో సుందరయ్య వర్ధంతి ని నిర్వహించారు. ఈసందర్భంగా వల్లెబోయిన కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో నరేంద్ర మాట్లాడుతూ చట్టసభలలో ప్రజల కోసం ఎలా పని చేయాలో నిరూపించారన్నారు. నిరాడంబరత, సిద్ధాంత స్వచ్ఛతకు, మానవ విలువలకు నిలువెత్తు రూపం గా పుచ్చలపల్లి సుందరయ్య నిలిచారన్నారు. కులమత ప్రాంతీయతత్వం లేకుండా మార్క్సిస్టు సిద్ధాంతాన్ని భారతదేశంలో అన్వయించి మార్గనిర్దేశం చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకు అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా పోరాటాలు నిర్మించడమే నేటి కమ్యూనిస్టులు కర్తవ్యమన్నారు. ఈసందర్భంగా పార్టీ పతాకాన్ని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎర్రిపోతు భద్రయ్య ఎగురవేశారు. ఈకార్యక్రమంలో యనమనగండ్ల రవి బాబు, అజ్మీర శోభన్ బాబు, ధరావత్ వినోద్, శేరు వెంకటేశ్వర్లు, రాచబంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య, భూక్య శీను, షేక్ చిన్న సైదులు, మాలోత్ హనుమ, భారత లక్ష్మి, బానోత్ బావ్ సింగ్, ధరావత్ రవి, భూక్య కఅష్ణ, కొండం వెంకటేశ్వర్లు, మాలోతు రామకోటి, మోతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు కమీషన్ చైర్మెన్‌కు ఫిర్యాదు



**దమ్మపేట ,మే20 మహా:** గత కొన్ని నెలలుగా మండలంలో పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి ఆయిల్ ఫామ్ గ్రోవర్స్ సొసైటీ రైతులు మంగళవారం రాష్ట్ర రైతు కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. సొసైటి బృందం సభ్యులతో అధ్యక్షులు తుంబూరు ఉమా మహేశ్వరరెడ్డి ,కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్య లు పలు సమస్యలను వివరిస్తూ కమీషన్ చాంబర్ లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందించారు. వాటిలో ముఖ్యంగా పామాయిల్ రైతాంగానికి ఆయిల్ ఫెడ్ చేస్తున్న అక్రమాలు ,నష్టాలను గురించి తెలియజేశారు. ఆయిల్ ఫెడ్ నర్సరీల ద్వారా కొంతమంది రైతులకు నపుంసక మొక్కలను ,జన్యుపరమైన లోపాలు ఉన్న పామాయిల్ మొక్కలను సబ్సిడీపై అందించారని ఆరోపించారు. ఇటీవల కాలంలో దమ్మపేట ,అశ్వారావుపేట మండలాలలో పర్యటించి ,పలు పామాయిల్ తోటలను సందర్శించిన ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డికి నేరుగా ఇట్టి సమస్యలను తెలియజేసినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు. నష్టపోయిన రైతులకు భీమా సౌకర్యం కల్పించి ,మొక్కల స్థానంలో క్రొత్తమొక్కలను అందించాలని మొర పెట్టుకున్న రైతులకు ఆయన నిరుత్సాహ సమాదానం చెప్పారని తెలిపారు.